సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 5 ఫిబ్రవరి 2025 పేజీలు 8



ఏపీ హిస్టరీ గ్రాండ్ టెస్ట్



# కేంద్ర బడ్జెట్ 2025-26

SSC, RRB, Reasoning ★ ఎకానమి




కరెంట్ అఫైర్స్

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



బయాలజీ

సూర్య


ఏపీపీఎస్సీ
గ్రూప్-2 మెయిన్స్
ఫిబ్రవరి 23,2025

# ఏపీ హిస్టరీ గ్రాండ్ టెస్ట్ -2

**1. ఈ క్రింది వానిని జతపరుచుము**

| ఎ | బి |
|---|---|
| 1. మెగాలితిక్ | ఎ. ఆదిమానవుడి సమాధులు |
| 2. మోనోలితిక్ | బి. ఉత్తర శిలా యుగం |
| 3. మైక్రోలితిక్ | సి. ఏకశిలా విగ్రహాలు |
| 4. మిసోలితిక్ | డి. మధ్యరాతి యుగం |
| | ఇ. బ్లేడులు, పెచ్చులు |

1. 1-ఎ, 2-సి, 3-ఇ, 4-డి
2. 1-ఎ, 2-డి, 3-బి, 4-సి
3. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4. 1-బి, 2-సి, 3-ఇ, 4-ఎ

**2. రాక్షసగుళ్ళు లేదా ఆదిమానవుడి సమాధులు ఏ కాలానికి చెందినవి?**
1. పాతరాతియుగం
2. ఇనుపరాతియుగం
3. సూక్ష్మరాతియుగం
4. నవీనరాతియుగం

**3. ఈ క్రింది వానిలో పాతరాతియుగపు స్థావరం కాని దానిని గుర్తించండి?**
1. భిల్ల సుర్గం 2. బేతంచెర్ల
3. భైరవకోన 4. గుడిమల్లం

**4. పాతపాడులో లభించిన చిత్రాలతో కూడిన మృణ్మయపాత్రలు ఏ కాలం నాటివి?**
1. తామ్రశిలాయుగం 2. నవీనరాతియుగం
3. పాతరాతియుగం 4. ఇనుపయుగం

**5. ఈ క్రింది వానిలో సరైన జతగా కానిది ఏది?**
1. అగస్త్యుడు - వైదిక సంస్కృతి ప్రచారకర్త
2. బావరి - బౌద్ధ సంస్కృతి ప్రచారకర్త
3. కొండకొద్ది - జైన సంస్కృతి ప్రచారకుడు
4. బాలక పింఛ - అజీవక సంస్కృతి ప్రచారకర్త

**6. ఈ క్రింది నాలుగు వ్యాఖ్యలలో సరి అయినవి ఎన్ని?**
ఎ. తేలివాహన నది పై ప్రాచీన ఆంధ్రనగరి ఉన్నది అని ప్రస్తావించినది సెరివణిజ జాతక కథ
బి. సెరివణిజ జాతక కథ ప్రకారం ప్రాచీన ఆంధ్రని ఆంధ్రనగరి అని వర్ణించినది.
సి. తేలివాహన నది అనగా కృష్ణానది
డి. భీమసేన జాతకకథ ప్రకారం ప్రాచీన ఆంధ్రాని ఆంధాపదం అని ప్రసావించినది.
1. నాలుగూ నిజం 2. నాలుగూ ఫాల్స్
3. ఏవేని మూడు నిజం
4. 'సి' మాత్రమే నిజం

**7. ఈ క్రింది వానిలో నిజం కానిది?**
1. సీసపు నాణెములు - ఇక్ష్వాకులు
2. ఇనుప నాణెములు - విష్ణుకుండినులు
3. ఫోటిన్ నాణెములు - ఆంధ్ర శాతవాహనులు
4. తార నాణెములు - కాకతీయులు

**8. ఈ క్రింది బిరుదులకు సంబంధించి జతపరచుము**

| ఎ | బి |
|---|---|
| 1. నవనగర స్వామి | ఎ. శాతవర్ధి |
| 2. బేణాకటక స్వామి | బి. బుద్ధుడు |
| 3. శ్రీ పర్వతీయ స్వామి | సి. గౌతమీపుత్ర శాతకర్ణి |
| 4. అప్రతిహత | డి. యజ్ఞశ్రీ శాతకర్ణి |
| | ఇ. వాశిష్ఠ పుత్ర రెండో పులోమావి |

1. 1-ఎ, 2-సి, 3-డి, 4-ఇ
2. 1-ఇ, 2-బి, 3-సి, 4-ఎ
3. 1-ఇ, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-సి, 3-డి, 4-ఇ

**9. శాతవాహనుల కాలంలో మాంబేనస్ అనునది**
1. ఒక నది పేరు 2. ఒక రాజు పేరు
3. ఒక నాణెం పేరు
4. ఒక గ్రీకు రాయబారి

**10. గౌతమీపుత్ర శాతకర్ణి ఆక్రమించుకున్న రాజ్యాలలో పడమర సరిహద్దు రాజ్యం ఏది?**
1. అకర 2. కుకుర
3. అపరాంత 4. అనూప

**11. ఆంధ్రభృత్యులే శ్రీపర్వతీయులు అని చెప్పిన ఆధారం ఏది?**
1. వాయుపురాణం 2. మత్స్య పురాణం
3. విష్ణుపురాణం 4. బ్రహ్మాండపురాణం

**12. సముద్రగుప్తుడు జారీచేసిన అలహాబాద్ శాసనంలో పేర్కొనబడిన హస్తివర్మ ఏ వంశానికి చెందన రాజు?**
1. ఆనందగోత్ర 2. బృహత్పలాయన
3. శాలంకాయన 4. విష్ణుకుండిన

**13. ఆచార్య నాగార్జునుడు దక్షిణాదిన కల 'వేదలి' అనే గ్రామంలో జన్మించారని చెప్పే సాహిత్యం ఏది?**
1. ప్రజ్ఞపరమిత 2. బుద్ధ చరిత్ర
3. మాధ్యమిక మూల 4. లంకావతార సూత్ర

**14. శాతవాహనుల సామాజిక విషయాలకు సంబంధించి నిజం కానివి ఎన్ని?**



ఎ. మహిళలు చట్టసభల్లో పాల్గొనేవారు
బి. ప్రభువుల్లో, ఉన్నత వర్గాల్లో బహుభార్యత్వం ఉంది
సి. స్త్రీలకు ఆర్థిక స్వాతంత్రం ఉంది మరియు సొంత ఆస్థి ఉంది.
డి. వితంతు వివాహాలు ఉన్నాయి.
1. ఎ,బి,సి లు నిజం
2. సి,బి,డిలు ఫాల్స్ 3. డి ఒక్కటే నిజం
4. ఎ,బి,సి,డి - ఈ నాలుగూ నిజం.

**15. శాతవాహనుల సామాజిక అంశాలకు చెంది నిజం కానిది గుర్తించండి.**
1. నాట్యకత్తెలు ఉపయోగించిన మైపూత పేరు అరద్ధళం
2. గుల్మికులు అనగా గ్రామ పాలనా పెద్దలు
3. కుటుంబం పితృస్వామికం మరియు మాతృ సంజ్ఞలను తమ పేర్లముందు ధరించడం
4. ఎర్రరంగు వస్త్రాలన్నా పుష్పాలన్నా మిక్కిలి ఇష్టం కాదు.

**16. ధాన్య కటకంలోని పూర్వశైల, శ్రీ పర్వతం లేదా నాగార్జున కొండలోని అపరశైల జగ్గయ్య పేటలోని ఉత్తర శైల, గుంటుపల్లిలోని రాజగిరిక, గుడివాడలోని సిద్ధార్థక - ఈ బౌద్ధ శాఖలకు మూలమయినది ఏది?**
1. హీనయాన 2. చైత్యకవాద
3. మహిషాశక 4. మహాయాన

**17. సమస్త భువనాశ్రయ అని బిరుదు పొందినది**
1. రెండో విక్రమేంద్ర వర్మ 2. గోవిందవర్మ
3. జయవర్మ 4. మాధవవర్మ

**18. కాడు వెట్టి అనే బిరుదు పొందిన ప్రాచీన ఆంధ్రరాజు**
1. విష్ణుగోప 2. త్రిలోచనాపాల
3. కరికాల 4. శాంతమాల

**19. వజ్ర పర్వతంగా సింహళబౌద్ధ గ్రంథాల ప్రకారము పిలువబడినది?**
1. అమరావతి 2. గుంటుపల్లి
3. ధరణికోట 4. భట్టిప్రోలు

**20. ఈ క్రింది వానిలో నిజం కానిది?**
1. ఉండవల్లి నాలుగు అంతస్థుల గుహలు
2. మొగల్రాజపురం - ఐదు గుహలు
3. భైరవకోన - ఎనిమిది గుహలు
4. భైరవకోన - ఆరు గుహలు

**21. కవిగాయక కల్పతరువు బిరుదు పొందిన వేంగి చాళుక్యరాజు ఎవరు?**
1. జటాచోడ భీమ 2. గుణగ విజయాదిత్య
3. రెండో అమ్మరాజు 4. దానార్ణవు

**22. ఈ క్రింది రాజులను బిరుదులను జతపరచండి**

| ఎ | బి |
|---|---|
| 1. విషమసిద్ధి | ఎ. గణపతిదేవుడు |
| 2. విజయసిద్ధి | బి. గుణగ విజయాదిత్య |
| 3. దయాగజ కేసరి | సి. కుబ్జవిష్ణువర్ధనుడు |
| 4. త్రిపురమర్త్యమహేశ్వర | డి. ప్రతాపరుద్రుడు |
| | ఇ. జయసింహ వల్లభుడు |

1. 1-డి, 2-బి, 3-ఎ, 4-ఇ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-ఎ, 2-డి, 3-ఇ, 4-బి
4. 1-సి, 2-ఇ, 3-డి, 4-బి

**23. సమస్త భువనాశ్రయ, సత్యాశ్రయ కులశేఖర బిరుదులను రాజరాజనరేంద్రునకు ఇచ్చినవారు**
1. నన్నయ్య 2. నారాయణభట్టు
3. పావులూరి మల్లన 4. చీదమార్య

**24. వేంగి చాళుక్యుల కాలంనాటి ప్రసిద్ధ జైనక్షేత్రం దానవులపాడు. కాగా ఇక్కడ సల్లేఖన వ్రతం చేపట్టి చనిపోయిన రాష్ట్రకూట రాజుని గుర్తించండి.**
1. రెండో కృష్ణ 2. మూడవ ఇంద్ర
3. మూడవ కృష్ణ 4. నాలుగవ ఇంద్ర

**25. జైన బసదికి ముషిణికొండ గ్రామాన్ని దానం చేసిన వేంగి చాళుక్యరాజు ఎవరు?**
1. రెండో విష్ణువర్ధన
2. మూడవ విష్ణువర్ధన
3. గుణగ విజయాదిత్య
4. రెండో విజయాదిత్యుడు

**26. వేంగి చాళుక్యుల జైన మతానికి ఆధారభూతమయిన వంశం ఏది?**
1. కాకతీయులు 2. కల్యాణీ చాళుక్యులు
3. రాష్ట్రకూటులు 4. వేములవాడ చాళుక్యులు

**27. యాపనీయ శాఖ ఏ మతానికి చెందినది?**
1. బౌద్ధం 2. జైనం
3. శైవం 4. వైష్ణవం

**28. నడుంబి బసదుల పేరిట జైన వసదులను నిర్మించి ఇచ్చిన వేంగి చాళుక్యుల రాణి ఎవరు?**
1. అక్క మహాదేవి 2. అయ్యణ మహాదేవి
3. శీలమహాదేవి 4. చల్లవ

**29. శైవమత శాఖలన్నింటిలోకెల్లా అతి ప్రాచీనమయినది పాశుపతశైవం. దీని స్థాపకుడిని శివుడి అవతారంతో కొలుస్తారు. అతనెవరు?**
1. లకులీశుడు 2. గజాంకుశుడు
3. భైరవుడు 4. విద్వేశ్వర

**30. వేంగి చాళుక్యుల కాలంలో కాలముఖుల కేంద్రాలు**
1. అమరావతి - బెడవాడ
2. శ్రీశైలం - ఆలంపురం
3. భైరవకోన - ముషిణికొండ
4. మొగల్రాజపురం - ఉండవల్లి

**31. వేంగి చాళుక్యుల శిల్పాలు కానివి ఏవి?**
1. చేబ్రోలు శిల్పాలు 2. బిక్కవోలు శిల్పాలు
3. భీమడోలు శిల్పాలు 4. జమ్మిదొడ్డి శిల్పాలు

**32. కాకతీయుల చెరువులకి సంబంధించిన స్టేట్మెంట్‌లను గమనించండి?**
ఎ. ధర్మసాగరం చెరువు మైలాంబ త్రవ్వించారు
బి. పానుగల్లు సముద్రమనే చెరువును మొదటి ప్రతాపరుద్రుడు తవ్వించెను.
1. 'ఎ' నిజమైనది 2. 'బి' నిజమయినది
3. ఎ మరియు బి రెండూ నిజం
4. ఎ మరియు బి రెండూ ఫాల్స్

**33. కాకతీయుల దేవాలయాలకి సంబంధించిన వ్యాఖ్యానాలను గమనించుము.**
ఎ. హనుమకొండ సిద్ధేశ్వరాలయాన్ని మొదటి ప్రోలు నిర్మించాడు.
బి. హనుమకొండ పద్మాక్షి ఆలయాన్ని రెండో ప్రోలరాజు నిర్మించాడు.
1. ఎ నిజం మరియు బి ఫాల్స్
2. బి నిజం మరియు ఎ ఫాల్స్
3. ఎ మరియు బి రెండూ నిజం
4. ఎ మరియు బి రెండూ ఫాల్స్

**34. తొలి తెలుగు అలంకార గ్రంథం ఆంధ్రభాషా భూషణంను రచించిన కవి**
1. మారన 2. కేతన
3. భాస్కర 4. పోతన

**35. ఈ క్రింది రచనలను సరిగ్గా జతపరచుము.**

| ఎ. | బి. |
|---|---|
| 1. సకల నీతిసారం | ఎ. శివదేవయ్య |
| 2. పురుషార్థ సారం | బి. ప్రతాపరుద్రుడు |
| 3. నీతిసార ముక్తావళి | సి. బద్దెన |
| 4. నీతిసారం | డి. మడికి సింగన |
| | ఇ. కేతన |

1. 1-డి,2-ఎ,3-సి,4-బి
2. 1-ఎ,2-బి,3-సి,4-డి
3. 1-సి,2-ఎ,3-డి,4-బి
4. 1-ఎ,2-డి,3-సి,4-బి

**36. కాకతీయుల సామాజిక అంశాలకి సంబంధించి సరికాని వివరణ ?**
1. కాకతీయుల సామాజిక వ్యవస్థలో బలమైన కులవ్యవస్థ ఉంది.
2. బాల్య వివాహాలు లేవు
3. సతీ సహగమనం ఉన్నది.
4. వేశ్యావ్యవస్థ అనుమతింపబడినది.

**మోడల్ పేపర్ సహకారం...**
**కెజిహెచ్ అకాడమి , హైదరాబాద్**

ఏపీపీఎస్సీ
గ్రూప్-2 మెయిన్స్
ఫిబ్రవరి 23,2025

# ఏపీ హిస్టరీ గ్రాండ్ టెస్ట్ -2

**37. కాకతీయుల నాణెములలో ఇది లేదు?**
1. వీసం 2. కానీ
3. మాడ 4. ఏణం

**38. కాకతీయుల కాలంనాటి ఆహార విహారాలకి సంబంధించిన వ్యాఖ్యానాలను గమనించండి?**
ఎ. భోగిభాండాలు అనగా ధాన్యము
బి. కోలభాండాలు అనగా నువ్వులు, ఆవాలు, మిరియాలు,
సి. మణిభాండాలు అనగా ముత్యాలు, పగడాలు, గాజు, రుద్రాక్షలు
డి. భూరి భాండాలు అనగా దానధర్మాలు.
1. ఎ,బి,సి,డిలు నిజం 2. డి మాత్రమే ఫాల్స్
3.ఎ ఒక్కటే నిజం 4. ఎ,బి,సిలు ఫాల్స్

**39. బ్రాహ్మణులలో వైదికులు మరియు నియోగులు అని కులాలు ఏర్పడిన కాలము ఏది?**
1. రుద్రమదేవి కాలం 2. గణపతిదేవుడి కాలం
3. రెండో ప్రతాపరుద్రుడి కాలం
4. మొదటి ప్రతాపరుద్రుడి కాలం

**40. ఈ క్రింది జతలను గమనించండి.**
ఎ. ఈదరవారు – గీత కార్మికులు
బి. తమ్మడ్లు – వ్యవసాయదారులు
సి. దాసరులు – శైవులు
డి. జంగం వారు – వైష్ణవులు
1. పై వానిలో నాలుగు కూడా నిజం
2. పై వానిలో రెండు జతలు నిజం
3. పై వానిలో ఒక్క జత నిజం
4. పై జతలలో అన్నీ నిజం

**41. కాకతీయుల పాలనలో గ్రామ పాలనా పెద్దలను అయగార్లు అంటారు. వీరు ఎంతమంది?**
1. ఆరుగురు 2. పన్నెండు
3. పద్దెనిమిది 4. డెబ్బదిరెండు

**42. ప్రస్తుతం రాష్ట్రంతో సమానమయిన విజయనగర కాలంనాటి పాలనా విభాగం ఏది?**
1. నాడు 2. ప్రదేశం
3. మండలం 4. ఇవేవీకావు

**43. విజయనగర కాలంనాటి అమరనాయంకర సైనిక వ్యవస్థకి సంబంధించి నిజం కానిది?**
1. ఈ వ్యవస్థ కాకతీయుల నాయంకర వ్యవస్థ నుండి తీసుకోబడింది.
2. ఈ వ్యవస్థ సమకాలీన ఢిల్లీ సుల్తానుల ఇక్తా వ్యవస్థ నుండి తీసుకోబడింది.
3. అమర నాయంకరుడు అమరంలో పన్ను వసూలు బాధ్యతను కలిగి ఉంటాడు.
4. దుర్గాల రక్షణను అమరనాయంకరుడే చూడాలి.

**44. విజయనగరం రాజ్యానికి మరియు పంట పొలాలకు ప్రధాన నీటి వనరు ఏది?**
1. కాలువలు 2. ఆనకట్టలు
3. చెరువులు 4. వర్షాధారం

**45. పర్షియా గుర్రాల వ్యాపారి ఫెర్రో న్యూనిజ్ ప్రకారం విజయనగరంలో**
1. మహిళా జ్యోతిష్యులున్నారు.
2. మహిళా రక్షక భటులున్నారు.
3. మహిళా మల్లయోధులున్నారు.
4. బహుభార్యత్వం లేదు.

**46. మాలిక్–ఇ–దక్కన్ అనగా?**
1. తళ్ళికోట యుద్ధంలో పాల్గొన్న ఐదుగురు బహుమనీ రాజులు
2. తళ్ళికోట యుద్ధంలో భారీగా ఉపయోగించ బడిన ఫిరంగి
3. భౌగోళికంగా రాయచూర్ దో–ఆబ్
4. బహ్మనీల మంత్రి మహ్మద్ గవాన్

**47. విజయనగర రాజులు లంచగొండులయిన పాలనాధికారులను ఎలా నియంత్రణ చేయగలిగారు?**
1. రకరకాల దివ్య పరీక్షల ద్వారా
2. ఏనుగులతో తొక్కించడం ద్వారా
3.లంచగొండులయిన అధికారుల కార్యాలయాల ముందు సత్యాగ్రహాలు చేయడం ద్వారా
4. లంచగొండులను శాశ్వతంగా పదవుల నుండి తొలగించడం ద్వారా

**48. 1498లో వాస్కోడిగామా కేరళలోని కాలికట్‌ని దర్శించినపుడున్న విజయనగర రాజవంశం గుర్తించుము?**
1. సంగమ 2. తుళువ
3. సాళువ 4. అరవీడు

**49. శ్రీ కృష్ణదేవరాయలు తన తూర్పు దిగ్విజయ యాత్రల్లో భాగంగా తులాపురుష దానాన్ని నిర్వహించిన ప్రదేశం ఏది?**
1. కొండవీడు 2. కొండపల్లి
3. ఉదయగిరి 4. అమరావతి

**50. శ్రీకృష్ణదేవరాయలి కాలంలో ఉమ్మత్తూరును ఏలిన పరిపాలకుడి పేరేది?**
1. రంగనాథ 2. రంగరాజ
3. గంగరాజా 4. కొల్లెగల్‌రాజు

**51. విజయనగరానికి–బహ్మనీలకు మధ్య బలమయిన ఘర్షణకు ప్రధాన కారణం?**
1. జీహాద్
2. సారవంతమయిన రాయచూర్ దో ఆబ్
3. రాజ్యాధికార కలహాలు
4. అళియరాయరాయలి మితిమీరిన అహంకారం



**52. విజయనగర రాజధాని హంపి కాగా శ్రీకృష్ణ దేవరాయలి కాలంలో మరో రాజధాని నగరం నిర్మించబడినది. దాని పేరు నాగులాంపురం. కాగా నాగులాంపురాన్ని ప్రస్తుతం ఏ పేరుతో పిలుస్తున్నారు?**
1. బెంగుళూరు 2. చిక్‌మంగుళూర్
3. బెల్గాం 4. హొస్పేట్

**53. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంచే నిషేధించబడిన చింతామణి నాటక రచయిత ఎవరు?**
1. కోరాడ రామచంద్రమూర్తి
2. గురజాడ అప్పారావు
3. కాళ్ళకూరి నారాయణరావు
4. కొండుభట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి

**54. 1605లో నెదర్లాండ్స్ లేదా డచ్ వారి ప్రధాన కేంద్రం ఏది?**
1. సూరత్ 2. భీమిలి
3. మచిలీపట్నం 4. నిజాంపట్నం

**55. గొడ్డలి పన్నుకి వ్యతిరేకంగా జరిగిన రేకపల్లి తిరుగుబాటుకు (1879) నాయకుడు ఎవరు?**
1. అంబుల్ రెడ్డి 2. తమ్మన్న దొర
3. చంద్రయ్య
4. సర్దార్ జంగం పులికంట సాంబయ్య

**56. ఈ క్రింది వానిలో ఏ పోరాటం చిగురు పన్నుకి వ్యతిరేకంగా 1879లో జరిగింది?**
1. వడ్డిగూడెం పోరాటం 2. రంపపోరాటం
3. మన్యం పోరాటం 4. మిరప టపా పోరాటం

**57. వందేమాతరం ఉద్యమకాలంలో రాజమండ్రి కళాశాల సంఘటన జరిగింది. ఇందులో పాల్గొన్నందుకు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు సస్పెండ్ అయ్యారు. ఇలా గాడిచర్లను సస్పెండ్ చేసిన అప్పటి రాజమండ్రి ట్రైనీ కాలేజి ప్రిన్సిపల్ ఎవరు?**
1. విలియం హంటర్ 2. జనరల్ హంటర్
3. మార్క్విస్ హంటర్ 4. మార్క్ హంటర్

**58. హోంరూల్ ఉద్యమకాలంలో అనిబిసెంట్ మదనపల్లిలో ఏర్పాటు చేసిన జాతీయ కళాశాలకు ప్రిన్సిపల్ ఎవరు?**
1. హెచ్.జె. కజిన్స్ 2. ఫెండర్‌కోస్టు
3. విలియం టేలర్ 4. మార్క్ టేలర్

**59. అల్లూరి సీతారామరాజును పట్టుకోవటానికి మన్యం ప్రాంతానికి వచ్చిన రూదర్‌ఫోర్డ్ అంతకు మునుపు ఎవరు?**
1. అనంతపురం జిల్లా కలెక్టర్
2. గుంటూరు సబ్ కలెక్టర్
3. మలబార్‌దళం నాయకుడు
4. బ్రిటీష్ స్పెషల్ కమిషనర్

**60. 1928 ఫిబ్రవరి 3న సైమన్ కమిషన్‌కి వ్యతిరేకంగా మద్రాసు నిరసన సభకి అధ్యక్షులు ఎవరు?**
1. అయ్యదేవర కాళేశ్వరరావు
2. టంగుటూరి ప్రకాశం
3. బులుసు సాంబమూర్తి
4. తెన్నేటి విశ్వనాధం

**61. 1928 సైమన్ కమిషన్‌కి వ్యతిరేకంగా మద్రాసులో జరిగిన ర్యాలీకి నాయకులు ఎవరు?**
1. టంగుటూరి ప్రకాశం
2. అయ్యదేవర కాళేశ్వరరావు
3. తెన్నేటి విశ్వనాధం
4. భోగరాజు పట్టాభిసీతారామయ్య

**62. గుంటూరుజిల్లా తుళ్ళూరు, నిడుబ్రోలులలో కమ్యునిష్టు రాజకీయ పాఠశాలలను ఏర్పాటు చేసినది?**
1. ఎన్.జి. రంగ
2. పుచ్చలపల్లి సుందరయ్య
3. చంద్రరాజేశ్వరరావు
4. అన్నాప్రగడ కామేశ్వరరావు

**63. ఆంధ్రా జాతీయోద్యమ కాలంలో కాంగ్రెస్ అనే పత్రిక?**
1. కాంగ్రెస్ వారిది 2. కమ్యూనిస్టులది
3. సోషలిస్టులది
4. వ్యవసాయ సంఘాల వారిది

**64. 1913లో విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ తొలి లైబ్రరీ అసోసియేషన్‌కు తొలి అధ్యక్షులు ఎవరు?**
1. అయ్యంకి వెంకట రమణయ్య
2. గాడిచర్ల హరిసర్వోత్తమరావు
3. పాతూరి నాగభూషణం 4. చిలకమర్తి

**65. నెమలి నృత్యాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏ గిరిజన తెగవారు చేస్తారు?**
1. కోయ 2. గోండు
3. సవర 4. చెంచు

**66. పొట్టి శ్రీరాములు గారి ఆత్మార్పణకు (1952 డిశెంబరు)ప్రధాన కారణం ఏమిటి?**
1. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు
2. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు
3.మద్రాసు రాజధానితో కూడిన ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు
4. కర్నూల్ రాజధానితో కూడిన ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు

**67. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఎంతశాతం జనాభా తెలుగువారు ఉండినారు?**
1. 58% 2. 40%
3. 60% 4. 50%

**68. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రారంభమయిన తొలి దశలో (1911) ఆంధ్రరాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పత్రిక ఏది?**
1. స్వతంత్ర 2. ఆంధ్రపత్రిక
3. కృష్ణాపత్రిక 4. ది హిందూ

**69. ఎన్.జి. రంగా గారి కృషికార్ లోక్ పార్టీ ప్రకారం ఆంధ్రరాష్ట్ర రాజధానిగా దేనిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు?**
1. విజయవాడ 2. నిడుబ్రోలు
3. కర్నూలు 4. తిరుపతి

**70. ఆంధ్రా ఠాగూర్‌గా పిలువబడిన ఒకప్పటి ఆంధ్రా ముఖ్యమంత్రిని గుర్తించండి.**
1. దామోదరం సంజీవయ్య
2. నీలం సంజీవరెడ్డి
3. భవనం వెంకట్రామిరెడ్డి
4. బెడవాడ గోపాలరెడ్డి

**71. పెద్దమనుషుల ఒప్పందం ఆంధ్రా–రాయలసీమ–తెలంగాణ నాయకుల మధ్య 1956లో జరిగిన ప్రదేశాలు**
1. శ్రీభాగ్ గృహం 2. హైదరాబాద్‌లోని హౌస్
3. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్
4. ఎన్‌జి రంగా భవన్ గారి భూమి.

**72. 1969 తెలంగాణా ఉద్యమ కాలంనాటి ఆంధ్రప్రదేశ్ సి.ఎం. ఎవరు?**
1. జలగం వెంగళరావు 2. కాసు బ్రహ్మానందరెడ్డి
3. మర్రి చెన్నారెడ్డి 4. పి.వి. నరసింహారావు

**73. 1956 ఆంధ్రప్రదేశ్ ఏర్పడే నాటికి హైద్రాబాద్ చివరి ముఖ్యమంత్రి ఎవరు?**
1. మర్రి చెన్నారెడ్డి 2. కె.వి. రంగారెడ్డి
3. మీర్ ఉస్మాన్ అలీఖాన్
4. బూర్గుల రామ కృష్ణారెడ్డి

**74. 1972 జై ఆంధ్రా ఉద్యమంలో భాగంగా విజయవాడలో ఏర్పాటు చేసిన సమాంతర ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా పనిచేసినది ఎవరు?**
1. కాకాని వెంకటరత్నం 2. బి.వి. సుబ్బారెడ్డి
3. తెన్నేటి విశ్వనాధం 4. గౌతులచ్చన్న

**75. ఎన్.టి.ఆర్.కి భారత ప్రభుత్వం ఇచ్చిన పురస్కారం గుర్తించండి?**
1. పద్మశ్రీ 2. పద్మవిభూషణ్
3. పద్మభూషన్
4. రఘుపతి వెంకయ్య పురస్కారం.

**జవాబులు :**
1)1, 2)2, 3)4, 4)1, 5)4, 6)1, 7)4, 8)3, 9)2, 10)2, 11)2, 12)3, 13)4, 14)1, 15)4, 16)2, 17)1, 18)2, 19)3, 20)4, 21)3, 22)4, 23)1, 24)4, 25)2, 26)3, 27)2, 28)2, 29)1, 30)2, 31)3, 32)3, 33)3, 34)2, 35)1, 36)2, 37)4, 38)2, 39)2, 40)2, 41)2, 42)3, 43)1, 44)2, 45)4, 46)2, 47)3, 48)3, 49)4, 50)3, 51)2, 52)4, 53)3, 54)3, 55)1, 56)2, 57)4, 58)1, 59)2, 60)3, 61)1, 62)4, 63)2, 64)4, 65)4, 66)3, 67)2, 68)4, 69)4, 70)4, 71)3, 72)2, 73)3, 74)2, 75)1



హిస్టరీ రఫీసార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

JANUARY 2025

**1.ఇటీవల కెనడా ప్రధానమంత్రి జసిన్ ట్రూడో తన రాజీనామాను ప్రకటించారు. అయితే ట్రూడో ఏ సంవత్సరంలో కెనడా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు?**
1. 2014 2. 2015
3. 2012 4. 2016

**2. HMPV వైరస్ కు సంబంధించిన కేసులను జనవరి 6, 2025 న భారతదేశంలో ఈ రాష్ట్రాలలో గుర్తించడం జరిగింది?**
1. కేరళ, కర్ణాటక
2. గుజరాత్, మహారాష్ట్ర
3. గుజరాత్, కర్ణాటక
4. ఒడిశా, కేరళ

**3. సీనియర్ జర్నలిస్ట్ ఎన్. వి. అర్యామి రాసిన పుస్తకం “ దిఆడిసిఆఫ్యాన్ ఇండియన్ జర్నలిస్ట్” పుస్తకం లో ఈ క్రింది వారిలో ఏ భారత ప్రధానమంత్రి గురించి ప్రస్తావించడం జరిగింది?**
1. నరేంద్ర మోడీ 2. రాజీవ్ గాంధీ
3. మొరార్జీ దేశాయ్ 4. ఇందిరాగాంధీ

**4. యువశక్తి “ విజన్ ఫర్ వికసిత్ భారత్ - 2047 అను పుస్తకాన్ని ఇటీవల ఎవరు ఆవిష్కరించారు?**
1. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా
4. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**5. భారత అటవీ స్థితిగతులు నివేదిక -2023 ప్రకారం దేశంలో మడ అడవులు ఎక్కువగా విస్తరించిన ప్రాంతాలలో మొదటి మూడు స్థానాలలో ఉన్న ప్రాంతాలను గుర్తించండి?**
1. గుజరాత్, పశ్చిమబెంగాల్, అండమాన్ నికోబార్
2. పశ్చిమబెంగాల్, గుజరాత్, అండమాన్ నికోబార్
3. పశ్చిమ బెంగాల్, కేరళ, గుజరాత్
4. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్

**6. క్యూఎస్ వరల్డ్ ఫ్యూచర్ స్కిల్స్ ఇండెక్స్ 2025 లో భారత్ యొక్క ర్యాంక్ ఎంత?**
1. మొదటి ర్యాంక్ 2. రెండవ ర్యాంక్
3. మూడవ ర్యాంక్ 4. నాలుగవ ర్యాంక్

**7. హెన్లీ పాస్పోర్ట్ ఇండెక్స్ 2025 లో భారత్ ర్యాంక్?**
1. 95 2. 85
3. 75 4. 45

**8. ఈ క్రింది వాటిని జతపరచండి**
గ్లోబల్ హెల్త్ ఇండెక్స్ 2024 నివేదిక దేశాలు ర్యాంకులను జతపరచండి
దేశము ర్యాంకు
1. సింగపూర్ ( ) A. 1
2. బ్రిటన్ ( ) B. 34
3. అమెరికా ( ) C. 69
4. భారత్ ( ) D. 112
1. A, B, C, D 2. B, A, C, D
3. C, A, B, D 4. A, C, B, D

**9. న్యూఢిల్లీలోని భారత మండపంలో రూరల్ ఇండియా మహోత్సవం-2025 ను ఏ తేదీన ప్రారంభించారు?**
1. జనవరి 4, 2025
2. జనవరి 12, 2025
3. జనవరి 3, 2025
4. జనవరి 15, 2025




**10. ఇటీవలపంచాయత్ సే పార్లమెంట్ 2.0 కార్యక్రమం ను లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రారంభించారు. దీనికి 22 రాష్ట్రాల నుంచి పంచాయతీరాజ్ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంతమంది గిరిజన మహిళా ప్రతినిధులు హాజరయ్యారు?**
1. 300 2. 500
3. 245 4. 375

**11. ఇటీవల పురావస్తు శాఖ అధికారులు సింధు నాగరికత నాటి ఆనవాళ్లను ఏ రాష్ట్రంలో గుర్తించారు?**
1. గుజరాత్ 2. తమిళనాడు
3. తెలంగాణ 4. బీహార్

**12. ఇటీవల వార్తల్లో నిలిచిన గ్వాదర్అంతర్జాతీయ విమానాశ్రయం ఏ దేశంలో కలదు?**
1. చైనా 2. పాకిస్తాన్
3. ఆఫ్ఘనిస్తాన్ 4. బలూచిస్తాన్

**13. 47వ అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికా గా మారుస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ను జారీ చేశారు. అయితే” గల్ఫ్ ఆఫ్ మెక్సికో “ఎన్ని లక్షల చదరపు కిలోమీటర్ల మేరకు విస్తరించి ఉంది?**
1. 14 లక్షల చదరపు కిలోమీటర్లు
2. 12 లక్షల చదరపు కిలోమీటర్లు
3. 16 లక్షల చదరపు కిలోమీటర్లు
4. 17 లక్షల చదరపు కిలోమీటర్లు

**14. 2025లో క్వాడ్ దేశాల సదస్సును భారత్‌లో నిర్వహించనున్నారు. ఈ క్రింది వాటిలో క్వాడ్‌లో గల దేశాల జాబితాను గుర్తించండి?**
1. అమెరికా, ఆస్ట్రేలియా, భారత్, చైనా
2. అమెరికా, భారత్, బ్రెజిల్, ఆస్ట్రేలియా
3. ఆస్ట్రేలియా, అమెరికా, భారత్, జపాన్
4. ఆస్ట్రేలియా, భారత్, ఈజిప్ట్, రష్యా

**15. ముడి జనపనార (జూట్) కనీస మద్దతు ధరను 2025-26 మార్కెటింగ్ సీజన్లో క్వింటాలుకు ఎంత మేర పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది?**
1. రూ. 315 2. రూ. 300
3. రూ. 435 4. రూ. 475

**16. కోవిడ్ సంక్షోభం తర్వాత రాష్ట్రాలకు మూలధన వ్యయం కింద కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తోంది. 2023-24 లో అత్యధిక మొత్తంలో నిధులు పొందిన రాష్ట్రాలు?**
1. ఉత్తర్ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్
2. ఉత్తర్ప్రదేశ్, రాజస్థాన్, అస్సాం
3. మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్
4. బీహార్, రాజస్థాన్, అస్సాం

**17. ఇటీవల స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించిన దేశం ఏది?**
1. సింగపూర్ 2. థాయిలాండ్
3. తైవాన్ 4. చైనా

**18. ఈ క్రింది అంశాలను పరిశీలించండి?**
1. భారత స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా జనవరి 23న పరాక్రమ దివస్‌గా నిర్వహిస్తున్నారు.
2. భారత ప్రభుత్వం 2021లో జనవరి 23ను పరాక్రమ దివస్‌గా ప్రకటించింది.
3.1943 లో ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించారు.
4. సుభాష్ చంద్రబోస్‌కు దేశ్ నాయక్ అనే బిరుదును రవీంద్రనాథ్ ఠాగూర్ ఇచ్చారు
1. 1,2 మాత్రమేసరైనవి
2. 2,3 మాత్రమేసరైనవి
3. 1,3, సరైనవి, 2,4 సరికానివి
4. పైవన్నీసరైనవి

**19. ఈ క్రింది అంశాలను పరిశీలించండి? ఏదితప్పు/ సరైనవి గుర్తించండి?**
1. సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్పురస్కార్ - 2025 కు హైదరాబాదులోని ఇన్కాయిస్ అనేసంస్థ ఎంపికయింది.
2. సుభాష్ చంద్రబోస్ 125వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ అవార్డును 2019 నుంచి ఏటా జనవరి 23న కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది.
3. ఇప్పటివరకు ముగ్గురు వ్యక్తులు ఆరు సంస్థలు ఈ అవార్డును అందుకున్నాయి.
4. ఈ అవార్డుకి ఎంపికైన సంస్థలకు రూ. 51 లక్షల నగదు, ధ్రువ పత్రం వ్యక్తులకైతే ఐదు లక్షల నగదు, ధ్రువ పత్రం అందిస్తారు.
1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 2,3,4 మాత్రమే 4. పైవన్నీసరైనవి

**20. బేటి బచావో బేటి పడావో అనే పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?**
1.2015 జనవరి 2. 2016 జనవరి
3. 2014 జనవరి 4. 2017 జనవరి

**21. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో డీఆర్డీవో అభివృద్ధి చేసిన ఏ క్షిపణిని తొలిసారిగా రిపబ్లిక్ డే పరేడ్లో రక్షణ శాఖ ప్రదర్శించింది?**
1. నాగస్త్ర 2. బ్రహ్మోస్
3. ప్రళయ్ 4. పృధ్వి

**22. ఇటీవల ఆంధ్రప్రదేశ్లో ఫ్లెమింగో ఫెస్టివల్ ను జనవరి18 నుండి20 వరకు ఏ జిల్లాలో నిర్వహించారు?**
1. తిరుపతిజిల్లా
2. నెల్లూరుజిల్లా
3. తూర్పుగోదావరి జిల్లా
4. పశ్చిమగోదావరిజిల్లా

**23. 2022-23 ఏడాదికి సంబంధించి ఫైనాన్షియల్ ర్యాంకింగ్స్‌ను నీతి అయోగ్ఇటీవల విడుదల చేసింది. దీనిలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన రాష్ట్రాలను గుర్తించండి?**
1. ఒడిశా, ఛత్తీస్ ఘడ్, గోవా
2. ఒడిశా, తెలంగాణ, గుజరాత్
3. ఒడిశా, కేరళ, ఆంధ్రప్రదేశ్
4. ఒడిశా, పంజాబ్, పశ్చిమబెంగాల్

**24. కేంద్ర ఎన్నికల సంఘం 2025 జనవరి 22న విడుదల చేసిన గణాంకాల ప్రకారం, దేశంలో ఓటర్ల సంఖ్య?**
1. 98.1 కోట్లు 2. 97.1 కోట్లు
3. 99.1 కోట్లు 4. 96. 1 కోట్లు

**25. 97 వ ఆస్కార్ నామినేషన్లలో 2025 లో మన దేశం నుంచి ఎంపికైన లఘు చిత్రం పేరు?**
1. అనూజ 2. కంగువ
3. గర్ల్స్‌విల్‌బీగర్ల్స్ 4. దిగోట్‌ఆఫ్లైఫ్

**26. భారత పర్వతారోహకురాలు భావనాదేహారియా దక్షిణ అమెరికా ఖండంలోని అత్యంత ఎత్తైన “అకోన్ కాగ్వా పర్వతాన్ని అధిరోహించారు. అయితే దీని యొక్క ఎత్తు ఎంత?**
1. 6,961 మీటర్లు 2. 6,691 మీటర్లు
3. 9,661 మీటర్లు 4. 9,561 మీటర్లు

**27. ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలుచేస్తున్న తొలిరాష్ట్రం ఏది?**
1. ఉత్తరప్రదేశ్ 2. ఉత్తరాఖండ్
3. పశ్చిమబెంగాల్ 4. రాజస్థాన్

**జవాబులు :**
1)2, 2)3, 3)3, 4)1, 5)2, 6)2, 7)2, 8)1, 9)1, 10)2, 11)2, 12)4, 13)3, 14)3, 15)1, 16)1, 17)2, 18)4, 19)4, 20)1, 21)3, 22)1, 23)1, 24)3, 25)1, 26)1, 27)2

## బడ్జెట్ సమగ్ర స్వరూపం

(రూ.కోట్లలో)



| | 2023–2024 | 2024–2025 | | 2025–2026 |
|---|---|---|---|---|
| | వాస్తవ గణాంకాలు | బడ్జెట్ అంచనాలు | సవరించిన అంచనాలు | బడ్జెట్ అంచనాలు |
| 1. రెవెన్యూ వసూళ్లు | 27,29,036 | 31,29,200 | 30,87,960 | 34,20,409 |
| 2. పన్ను ఆదాయం | 23,27,251 | 25,83,499 | 25,56,960 | 28,37,409 |
| 3. పన్నేతర ఆదాయం | 4,01,785 | 5,45,701 | 5,31,000 | 5,83,000 |
| 4. మూలధన వసూళ్లు | 17,14,411 | 16,91,312 | 16,28,527 | 16,44,936 |
| 5. రుణాల తిరిగి వసూళ్లు | 26,646 | 28,000 | 26,000 | 29,000 |
| 6. ఇతర మూలధన వసూళ్లు | 33,122 | 50,000 | 33,000 | 47,000 |
| 7. అప్పులు, ఇతర వసూళ్లు | 16,54,643 | 16,13,312 | 15,69,527 | 15,68,936 |
| 8. మొత్తం వసూళ్లు | 44,43,447 | 48,20,512 | 47,16,487 | 50,65,345 |
| 9. మొత్తం వ్యయం | 44,43,447 | 48,20,512 | 47,16,487 | 50,65,345 |
| 10. రెవెన్యూ ఖాతా | 34,94,252 | 37,09,401 | 36,98,058 | 39,44,255 |
| 11. వడ్డీ చెల్లింపులు | 10,63,872 | 11,62,940 | 11,37,940 | 12,76,338 |
| 12. మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు | 3,03,916 | 3,90,778 | 2,99,891 | 4,27,192 |
| 13. మూలధన ఖాతా | 9,49,195 | 11,11,111 | 10,18,429 | 11,21,090 |
| 14. రెవెన్యూ లోటు (10-1) | 7,65,216 (2.6%) | 5,80,201 (1.8%) | 6,10,098 (1.9%) | 5,23,846 (1.5%) |
| 15. ప్రభావిత రెవెన్యూ లోటు (14-12) | 4,61,300 (1.6%) | 1,89,423 (0.6%) | 3,10,207 (1.0%) | 96,654 (0.3%) |
| 16. ద్రవ్య లోటు9-(1+5+6) | 16,54,643 (5.6%) | 16,13,312 (4.9%) | 15,69,527 (4.8%) | 15,68,936 (4.4%) |
| 17. ప్రాథమిక లోటు (16-11) | 5,90,771 (2%) | 4,50,372 (1.4%) | 4,31,587 (1.3%) | 2,92,598 (0.8%) |

N.Jagadeesh.
Content Writer
V. J. Study Circle



# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




### జీవప్రక్రియలు (లైఫ్ ప్రాసెస్)

**2. నిష్కాంతి చర్యలు / జీవ సంశ్లేషణ దశ :**

- నిష్కాంతి చర్యల మీద ప్రయోగాలు జరిపింది – మెల్విన్, కెల్విన్
- ఇవి కాంతి ఉన్నా లేకపోయినా జరుగుతాయి.
- నిష్కాంతి చర్యలు స్ట్రోమాటోలో జరుగుతాయి.
- కాంతి విశ్లేషణలో ఏర్పడిన $H^+$ అయాన్‌ను NADP అనే ప్రత్యేక అణువు గ్రహించి NADPH గా మారుతుంది.
- నిష్కాంతి చర్యలో NADPH యొక్క $H^+$ అయాన్ $CO_2$ తో కలిసి ATP శక్తిని వినియోగించుకొని గ్లూకోజ్‌గా ఉత్పత్తి చేస్తుంది. ఈ సంశ్లేషణ అనేక మధ్యస్థ పదార్థాలను (ముఖ్యంగా రిబ్యులోజ్ 1,5 డై ఫాస్ఫేట్) ఎంజైమ్ ఉపయోగించుకుంటూ అనేక సోపానాల్లో జరుగుతుంది.
- మొక్కల్లో ఏర్పడిన గ్లూకోజ్‌లు స్టార్చ్ రూపంలో నిల్వ చేయబడతాయి.
- కాంతి చర్యలు, నిష్కాంతి చర్యల మధ్య కాలవ్యవధి సెకన్‌లో 1000వ వంతు కంటే తక్కువ.
- పిండిపదార్థం యొక్క ఉనికిని గుర్తించే పరీక్షకాలు : 1. అయోడిన్ 2. బెటాడిన్ ద్రవము.
- పత్రాలపై అయోడిన్ బెటాడిన్ ద్రవము వేసినపుడు నీలిరంగులోకి మారితే పిండిపదార్థము ఉందునట్లు నిర్ధారణ చేయవచ్చు.
- కిరణజన్య సంయోగక్రియలో ఏర్పడే ప్రధాన ఉత్పన్నం గ్లూకోజ్
- కిరణజన్యసంయోగక్రియలో ఏర్పడే ఉప ఉత్పన్నం ఆక్సిజన్
- కిరణజన్య సంయోగక్రియకు జరగటానికి, ఉపయోగపడే కణాంగం హరిత రేణువులు.
- మొక్కలలో కార్బోహైడ్రేట్లు కాక ఇతర ఆహార పదార్థల సంశ్లేషణ

1. కార్బోహైడ్రేట్లు, కార్బన్, హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ అణువులతో తయారవుతాయి.
2. మాంసకృతులు, నత్రజని కలిగిఉన్న నత్రజనియుత పదార్థం.
3. గాలిలో అధిక మొత్తంలో నత్రజని వాయు రూపంలో ఉంటుంది.
4. నేలలో వాయు రూప నత్రజనిని మొక్కలు వినియోగించుకోదగిన రూపంలోకి మార్చి నేలలోకి విడుదల చేయగలిగే నిర్ధిష్టమైన బ్యాక్టీరియాలు ఉంటాయి.
5. ఇలా విడుదలైన నత్రజని మొక్కలచే నీటితో పాటు శోషించబడుతుంది. ఈ విధంగా మొక్కలు ఇతర అంశాలతో పాటు తమకు అవసరమైన నత్రజనిని పూరించుకుంటాయి. తర్వాత మొక్కలు మాంసకృతులు, క్రొవ్వులు వంటి వాటిని సంశ్లేషిస్తాయి.

**మొక్కలలో ఇతర పోషణ విధానాలు**

1. పత్రహరితం లేని మొక్కలు కొన్ని ఉంటాయి. అవి ఆహారాన్ని సంశ్లేషించుకోలేవు.
2. అటువంటి మొక్కలు, మానవులు, ఇతర జంతువుల వలె ఇతర మొక్కలు ఉత్పత్తి చేసిన ఆహారం పై ఆధారపడతాయి.
3. అటువంటి మొక్కలు పరపోషణ విధానాన్ని ఉపయోగిస్తాయి.
4. కస్క్యూట మొక్క దేనిపై అయితే ఎగబాకుతుందో ఆ మొక్క నుండి ఆహారాన్ని గ్రహిస్తుంది.
5. ఇది ఏ మొక్కపై పెరుగుతుందో దానిని అతిధేయి అంటారు. అతిధేయికి ఇది విలువైన పోషకాలు అందకుండా చేస్తుంది. కావున దీనిని పరాన్నజీవి అంటారు.




*Fig. 1.6 Pitcher plant showing lid and pitcher*

- పై పటంలో కూజాలాంటి నిర్మాణం రూపాంతరం చెందిన పత్రం.
- పత్రం మొక్క శీర్షం కూజా మొక్క నోరును తెరవగల, మూయగల మూతను ఏర్పరుస్తుంది. కూజా లోపలిభాగంలో క్రింది వైపుకు వంగి ఉన్న సన్నని వెంట్రుకలు వంటి నిర్మాణాలు ఉంటాయి.
- ఏదైనా కీటకం కూజాలోనికి ప్రవేశించినపుడు పైమూత మూసుకుపోయి కీటకం సన్నని వెంట్రుకల మధ్య చిక్కుకుంటుంది.
- కూజా నుండి విడుదలైన జీర్ణక్రియ ఎంజైములు కీటకాన్ని జీర్ణం చేస్తాయి. ఇలా కీటకాలను తినే మొక్కలను కీటకాహార మొక్కలు అంటారు.

**పూతికాహారాలు :**

1. చనిపోయిన, క్రుళ్ళిపోతున్న పదార్థముల నుండి జీవులు పోషకాలను తీసుకునే పోషణ విధానాన్ని 'పూతికాహార జీవులు పోషణ' అంటారు.
2. పూతికాహార పోషణా విధానమును ఉపయోగించుకునే మొక్కలను పూతికాహారులు అంటారు.



3. శిలీంధ్రాలు సిద్ధబీజాలు సాధారణంగా గాలిలో ఉంటాయి.
4. శిలీంధ్రాలు పచ్చళ్ళపైన, తోలు వస్తువుల పైన, బట్టల పైన, వెచ్చటి, తేమ వాతావరణంలో చాలా కాలం పాటు వదిలేసిన ఇతర వస్తువులపై పెరుగుతాయి.
5. అవి తడిగా, వెచ్చగా ఉన్న వస్తువులపై చేరినపుడు మొలకెత్తి పెరుగుతాయి.
6. కొన్ని జీవులు కలిసి జీవిస్తూ ఆవాసాన్ని, పోషకాలను పంచుకుంటాయి. దానిని సహజీవనం అంటారు.
7. ఉదాహరణకు కొన్ని రకాలైన శిలీంధ్రాలు మొక్కలు యొక్క వేర్లలో పెరుగుతాయి. ఆ మొక్కలు శిలీంధ్రాలకు ఆహారాన్ని అందిస్తాయి. బదులుగా నీటిని, కొన్ని రకాలైన పోషకాలను నేలనుండి గ్రహించడానికి వాటి సహాయాన్ని తీసుకుంటాయి.
8. 'లైకెన్' అని పిలువబడే జీవులలో పత్రహరితం కలిగి నటువంటి శైవలం ఒక భాగస్వామిగాను, శిలీంధ్రం మరో భాగస్వామిగాను కలిసి జీవిస్తాయి.
9. చాలా రకములైన (శైవలాలు) శిలీంధ్రాలు, ఈస్ట్, పుట్టగొడుగులు వంటివి ఉపయోగకరమైనవి. కొన్ని శిలీంధ్రాలు, మొక్కలు, జంతువులకు, మానవులకు కూడా వ్యాధులు కలుగజేస్తాయి. కొన్ని శిలీంధ్రాలు ఔషధాల తయారీలో కూడా ఉపయోగిస్తారు.

**నేలలోకి పోషకాలు ఎలా భర్తీ చేయబడతాయి?**

1. మొక్కలు ఖనిజ లవణాలను పోషకాలను నేల నుండి గ్రహిస్తాయి.
2. రసాయన మరియు సేంద్రియ ఎరువులలో నత్రజని, పొటాషియం మరియు గంధకం మొదలైన మొక్కలకు పోషకాలు ఉంటాయి.
3. నేలసారం పెరిగేందుకు ఈ పోషకాలను ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలి. మనం మొక్కలకు అవసరమైన పోషకాలను పూరించగలిగితే మనంవాటిని చక్కగా పెంచవచ్చు, ఆరోగ్యంగా ఉంచవచ్చు.
4. సాధారణంగా పంటమొక్కలు పోషకాలను తయారు చేసుకోవటానికి ఎక్కువ మొత్తంలో నత్రజనిని పీల్చుకుంటాయి.
5. పంటకోత తరువాత, నేలలో నత్రజని లోపిస్తుంది. గాలిలో అధిక మొత్తంలో వాయురూపంలో నత్రజని లభిస్తున్నప్పటికీ మొక్కలు దానిని కార్బన్ డై ఆక్సైడ్‌ను వినియోగించుకున్నట్లు వినియోగించుకోలేవు. వీటికి నత్రజని అనువైన రూపంలో కావాలి.

- రైజోబియం సొంతంగా ఆహారం తయారుచేసుకోలేదు. అవి సాధారణంగా కంది, బఠాణీ, పెసలు, చిక్కుడు, మరియు ఇతర లెగ్యుమినస్ కుటుంబాలకు చెందిన మొక్కలు వేర్లులో నివసిస్తాయి.
- లెగ్యుమినేసి కుటుంబాలకు చెందిన మొక్కలు పెరిగే నేలల్లో నత్రజని సంబంధిత ఎరువులను కలిపే అవసరం ఉండదు.
- కీటకాహార మొక్కలను మనం పాక్షిక పరపోషకాలుగా భావించవచ్చు.

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

**1. ఒక జీవి ఆహారాన్ని తీసుకునే మరియు శరీరంలో దానిని వినియోగించే విధానం**
1. జీర్ణక్రియ 2. పోషణ
3. రక్తప్రసరణ 4. శ్వాసక్రియ

**2. జీవులు సరళపదార్థాల నుండి తమ ఆహారాన్ని తామే స్వయంగా తయారుచేసుకునే విధానాన్ని ....... అంటారు.**
1. స్వయంపోషణ 2. పరపోషణ
3. పూతికాహార పోషణ 4. పరాన్నజీవనం

**3. మొక్కలు తయారు చేసిన ఆహారపదార్థాలను తీసుకునే జీవులు**
1. పరపోషకాలు 2. స్వయంపోషకాలు
3. పరాన్నజీవులు 4. పూతికాహారులు

**4. మొక్కలు యొక్క ఆహార కర్మాగారాలు**
1. పుష్పాలు 2. ఫలాలు
3. పత్రాలు 4. వేర్లు

**5. సజీవుల యొక్క దేహం .............. అనే చిన్న చిన్న ప్రమాణాలతో తయారవుతుంది.**
1. అణువులు 2. పరమాణువులు
3. రేణువులు 4. కణాలు

**6. కణం ............. అని పిలువబడే పలుచని వెలుపలి పొరతో ఆవరించబడి ఉంటుంది.**
1. కణకవచం 2. కణత్వచం
3. కేంద్రకత్వచం 4. ప్లాస్మా కవచం.

**7. కణం మధ్యభాగంలో ...................... అనే స్పష్టమైన గుండ్రటి నిర్మాణం ఉంటుంది.**
1. కణ ద్రవ్యం 2. మైటోకాండ్రియా
3. హరితరేణువు 4. కేంద్రకం

**8. పత్రరంధ్రాలు వీటిచే ఆవరించబడి ఉంటాయి.**
1. భక్షక కణాలు 2. రక్షక కణాలు
3. ప్లాస్టిడ్లు 4. చిన్నచిన్న రంధ్రాలు

**9. పత్రాలలో ఉండే ఆకుపచ్చని వర్ణద్రవ్యం?**
1. పత్రహరితం 2. జాంథోఫిల్
3. ఆంథోసయినిన్ 4. ఫైకోబైలిన్

**10. కేంద్రకం ........... అని పిలువబడే జెల్లీ వంటి పదార్థంచే ఆవరించబడి ఉంటుంది.**
1. కణద్రవ్యం 2. జీవపదార్థం
3. ప్లాస్మాత్వచం 4. కేంద్రక త్వచం

**11. భూమిపై సమస్త జీవరాశులకు అంతిమ శక్తి వనరు ఏది?**
1. ఆక్సిజన్ 2. నేల
3. సూర్యుడు 4. నీరు

**12. సూర్యకాంతి సమక్షంలో మొక్కలు ఆహారాన్ని తయారుచేసే ప్రక్రియ**
1. శ్వాసక్రియ
2. కిరణజన్యసంయోగక్రియ
3. ద్రవోద్గమము 4. పైవన్నీ

**13. అన్నీ జీవులకు అత్యంత ఆవశ్యకమైన వాయువు**
1. హైడ్రోజన్ 2. ఆక్సిజన్
3. నైట్రోజన్ 4. కార్బన్‌డైఆక్సైడ్

**14. కార్బన్ డై ఆక్సైడ్ + ఎ ............. బి+ ఆక్సిజన్**
1. ఎ–నీరు, బి–కార్బాక్సిలిక్ ఆమ్లం
2. ఎ–కార్బన్‌డైఆక్సైడ్, బి–నీరు
3. ఎ–నీరు, బి–కార్బోహైడ్రేట్
4. ఎ–కార్బోహైడ్రేట్, బి–నీరు

**15. కిరణజన్యసంయోగక్రియకు అవసరమైన పదార్థాలు**
1. కార్బన్ డై ఆక్సైడ్ 2. పత్రహరితం
3. నీరు, సూర్యరశ్మి 4. పైవన్నీ

**16. క్రింది జీవులలో కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆహారం తయారవుతుంది.**
1. శైవలాలు 2. వైరస్‌లు
3. పరాన్నజీవి బాక్టీరియాలు
4. శిలీంధ్రాలు

**17. కార్బోహైడ్రేట్లు ఈ అణువులతో తయారు చేయబడతాయి.**
1. కార్బన్ 2. హైడ్రోజన్
3. ఆక్సిజన్ 4. పైవన్నీ

**18. ప్రోటీన్స్‌లో ఉండే ముఖ్యమైన పదార్థం**
1. నత్రజని 2. కార్బన్
3. హైడ్రోజన్ 4. ఆక్సిజన్

**19. బంగారుతీగగా పిలువబడేది**
1. క్లామిడోమోనాస్ 2. కస్క్యూట
3. ఆస్పర్జిల్లస్ 4. మ్యూకార్

**20. నెపంథిస్ (పిచ్చర్) అనేది ఒక**
1. పరాన్నజీవి 2. పూతికాహార మొక్క
3. కీటకాహార మొక్క 4. అతిధేయి

**జవాబులు :**

1)2, 2)1, 3)1, 4)3, 5)4, 6)2, 7)4, 8)2, 9)1, 10)1, 11)3, 12)2, 13)2, 14)3, 15)4, 16)1, 17)4, 18)1, 19)2, 20)3



D.SaiSree Reddy
Content Writer




# కేంద్ర బడ్జెట్ 2025-26

**వికసిత్ భారత్ లక్ష్యంగా వృద్ధికి ఊతం కల్పిస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 50 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. 12 లక్షల వార్షిక ఆదాయం వరకు ఐటీ తొలగింపు, సీనియర్ సిటిజన్లకు టీడీఎస్ పరిమితి పెంపు, రైతుల కోసం ప్రధానమంత్రి ధనధాన్యయోజన, కిసాన్ క్రెడిట్ కార్డులపై ప్రయోజనాలు మొదలైనవి ప్రధాన ఆకర్షణలు. ఈ బడ్జెట్‌లోని వివిధ రంగాలకు కేటాయింపులు పరిశీలిద్దాం.....**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు.

**బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం**

- రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు
- పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు
- పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు
- మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు
- రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు
- ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు
- అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు
- మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు
- మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు
- రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు
- వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు
- మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ. 4,27,192 కోట్లు
- మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు
- వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు
- రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు
- నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు
- ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు
- ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు

**బడ్జెట్ కేటాయింపులు ..**


- రక్షణ రంగం - రూ. 4,91,732 కోట్లు
- గ్రామీణాభివృద్ధి - రూ. 2,66,817 కోట్లు
- హోం శాఖ - రూ. 2,33,211 కోట్లు
- వ్యవసాయ, అనుబంధ రంగాలు - రూ. 1,71,437 కోట్లు
- విద్యారంగం - రూ. 1,28,650 కోట్లు
- ఆరోగ్య రంగం -రూ. 98,311 కోట్లు
- పట్టణాభివృద్ధి -రూ. 96,777 కోట్లు
- ఐటీ, టెలికాం - రూ. 95,298 కోట్లు
- ఇంధన రంగం- రూ. 81,174 కోట్లు
- వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు - రూ. 65,553 కోట్లు
- సామాజిక, సంక్షేమ రంగం - రూ. 60,052 కోట్లు
- శాస్త్ర, సాంకేతిక రంగం - రూ. 55,679 కోట్లు

**వేతన జీవులకు ఊరట**

2025 బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి కీలక మార్పులు చేసింది. వేతన జీవులకు ఊరట కలిగించేలా కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు ఆదాయంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలతో కలిపి రూ. 12.75 లక్షల వరకు ఆదాయంపై ఎలాంటి టాక్స్ కట్టాల్సిన పని లేదు.

**విద్యారంగం :**

బడ్జెట్‌లో విద్యారంగానికి 1,28,639 కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కృత్రిమమేథ (ఎఐ)ను కరికులంలో చేర్చి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని నిర్ణయించారు. ఐఐటీలలో మౌలిక సౌకర్యాల మెరుగుదల, సాంకేతిక పరిశోధన కోసం ఫెలోషిప్‌ల పెంపు, పరిశోధనలలో ఏఐను అనుసంధానించడం, 5 జాతీయ నైపుణ్య కేంద్రాల ఏర్పాటు, భారత్ నెట్ ప్రాజెక్టులో భాగంగా దేశంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు బ్రాడ్ బాండ్ సౌకర్యం కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో 50వేల అటల్ టింకరింగ్ ప్రయోగశాలల ఏర్పాటు, పి.ఎం. ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా రానున్న 10 సంవత్సరాలలో 4.1 కోట్ల యువతకు ఉపాధి కల్పన వంటివి ఈ బడ్జెట్‌లో విద్యా రంగానికి సంబంధించి




ప్రత్యేకతలు. భారతీయ భాషా పుస్తక్ పథకం కింద పాఠశాలలు, ఉన్నత విద్యాలయాలలో విద్యార్థులకు అన్ని భారతీయ భాషలలో డిజిటల్ పుస్తకాలు అందిస్తారు. వచ్చే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల కొత్త మెడికల్ సీట్లు వస్తాయి.

**రక్షణ రంగం**

బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.6,81,210.00 కోట్లను కేటాయించారు. తాజా కేటాయింపుల్లో రూ.1,92,387 కోట్లను మూల ధనంగా పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని కొత్త ఆయుధాలు కొనుగోలు, యుద్ధ విమానాలు, నౌకలు తదితర యుద్ధ సామగ్రి కొనుగోలుకు వినియోగించనున్నారు. ఇక రోజువారీ నిర్వహణ ఖర్చులు, జీతాల కోసం రూ.4,88,822 కోట్లను రెవెన్యూ వ్యయం కింద కేటాయించారు.

- కేంద్ర ప్రభుత్వం రానున్న మూడేండ్లలో దేశవ్యాప్తంగా అన్ని జిల్లా ఆసుపత్రులలో డేకేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నది.
- 2025-26 బడ్జెట్‌లో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖకు రూ. 3,794.30 కోట్లను కేటాయించింది.
- భారతీయ రైల్వేకు 2025-26 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో రూ. 2.52 లక్షల కోట్ల కేటాయింపు జరిగింది. 17,500 సాధారణ బోగీలు, 200 వందే భారత్, 100 అమృత్భారత్ రైళ్లు, 50 నమోభారత్ రైళ్లు తయారీకి నిధులు కేటాయించారు.

**బడ్జెట్ లోని ముఖ్యాంశాలు..**

- వృద్ధులకు వడ్డీపై వచ్చే ఆదాయంపై టీసీఎస్ రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచారు. అద్దె ద్వారా వచ్చే ఆదాయంపై 2.4 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచారు.
- రైతుల కోసం వార్షిక బడ్జెట్ 2025-26లో కొత్తగా ఆరు పథకాలు ప్రవేశపెట్టారు. పెట్టుబడి కోసం కిసాన్ క్రెడిట్ కార్డ్ స్కీమ్ ద్వారా ఇచ్చే రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచీ రూ.5 లక్షలకు పెంచారు.
- తక్కువ ఉత్పాదకత, పంటల సాంద్రత తక్కువగా ఉన్న వంద జిల్లాల కోసం పీఎం ధన ధాన్య కృషి యోజన తీసుకొస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఎక్కువ దిగుబడి ఇచ్చే, చీడ పీడలు, వాతావరణ విపత్తులను తట్టుకునే వంగడాలను అభివృద్ధి చేసేందుకు పరిశోధన వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. కొత్తగా 100కిపైగా వంగడాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. వంట నూనె గింజల జాతీయ కమిషన్ అమలు చేస్తారు.
- వంద జిల్లాలను ఎంపిక చేసి వ్యవసాయంలో అధునాతన పద్ధతులను అమలుచేస్తారు.
- గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టికి ప్రత్యేక చర్యలు
- పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం. రైతుల నుంచి నేరుగా పప్పు ధాన్యలు సేకరిస్తారు.
- పండ్లు, కూరగాయల ఉత్పత్తికి నూతన పథకం.
- ఎంఎస్ఎంఈలకు ఇచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచుతారు.
- స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంచుతారు.
- గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, ఈ-శ్రమ్ పోర్టల్ కింద గుర్తింపు కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తారు.
- జల్ జీవన్ మిషన్‌కు మరిన్ని నిధులు కేటాయిస్తారు. ఇప్పటికే ఈ పథకం కింద 15 కోట్ల మందికి రక్షిత మంచినీరు అందించారు.
- రూ.30 వేల పరిమితితో పట్టణ పేదల కోసం యూపీఐ లింక్డ్ క్రెడిట్ కార్డులు.
- రాష్ట్రాలకు రూ.1.5 లక్షల కోట్ల రుణాలు, 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందిస్తారు.
- బీమా రంగంలో ప్రస్తుతం 74 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐ 100 శాతానికి పెంచుతారు.
- కృత్రిమ మేధ అభివృద్ధికి రూ.500 కోట్లతో మూడు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.
- చిన్న స్థాయి అణు రియాక్టర్ల కోసం జాతీయ అణుశక్తి మిషన్, రూ.20 వేల కోట్లతో నేషనల్ న్యూక్లియర్ ఎనర్జీ మిషన్, 2030 నాటికి నాలుగు చిన్న, మధ్యస్థాయి రియాక్టర్ల ఏర్పాటు చేస్తారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణువిద్యుత్ ఉత్పత్తి లక్ష్యం.
- 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగిస్తారు.
- జనవిశ్వాస్ 2.0 బిల్లు
- పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాల కల్పన, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చేస్తారు.
- దేశ వ్యాప్తంగా పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల విక్రయానికి రెండో ప్రణాళిక తీసుకొస్తారు.
- వీధి వ్యాపారులకు ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం స్వానిధి పేరుతో ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. ఈ స్కీమ్ కింద అర్హులైన వీధి వ్యాపారులకు తొలుత రూ.10 వేల లోన్ ఇస్తారు. ఆ తర్వాత రుణ పరిమితి పెంచుతారు. క్రెడిట్ కార్డు తో యూపీఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. ప్రతి నెలా రూ.30 వేల వరకు ఎలాంటి వడ్డీ లేకుండా వ్యాపారం కోసం ఉపయోగించుకోవచ్చు.

**బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్,తెలంగాణకు కేటాయింపులు**

ఏ.పీ.లో పోలవరం ప్రాజెక్టుకు 5936 కోట్ల రూపాయలు, విశాఖ ఉక్కు కర్మాగారానికి 11,917 కోట్ల కేటాయించారు. తెలంగాణలో సింగరేణికి 1700 కోట్లు, ఎన్ఎమ్‌డిసికి 3,517 కోట్లు కేటాయించారు.

బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసేలా ఉందని అభివృద్ధికి ఊతం అందిస్తుందని, అన్నదాతలకు అభయం చేకూరుస్తుందని, విద్యారంగానికి ఊతాన్నిస్తుందని, వైద్యరంగం కేటాయింపులు బాగున్నాయని ముఖ్యంగా వేతన జీవులకు ఊరటనిస్తుందని ఎన్‌డిఏ మిత్రపక్షాలు వ్యాఖ్యానించగా ప్రతిపక్షాలు మాత్రం రాజకీయ బడ్జెట్ అని, బీహార్, ఢిల్లీ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని రూపొందించారని, విపక్ష రాష్ట్రాలకు కేటాయింపులలో అన్యాయం జరిగిందని విమర్శించాయి.

దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అనే గురజాడ కవితతో ప్రసంగాన్ని ప్రారంభించిన నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను పరిశీలిస్తే ఢిల్లీ, బీహార్ ఎన్నికలపై దృష్టి సారించి కేటాయింపులు చేసినట్లు కనిపిస్తోంది. ఎన్నో సంవత్సరాల నుండీ వేతన జీవులు ఎదురు చూస్తోన్న ఆదాయపన్ను పరిమితి పెంపు, రైతులకోసం ప్రవేశ పెట్టిన పథకాలుఖచ్చితంగా ఎన్నికల్లో అధికార పార్టీకి ఎంతోకొంత మేలు చేస్తాయి.



**- డా॥ వి. సతీష్**

**ఆర్థిక వ్యవస్థకు మంచి జరుగుతుంది..**

గతంలో ప్రభుత్వ పెట్టుబడి వ్యయంపైనే బడ్జెట్ ఎక్కువగా ఆధారపడి ఉండేది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వ ప్రైవేటు పెట్టుబడులు ఎగుమతుల వినియోగం పై కేంద్రం దృష్టి సారించింది. ఇది ఆర్థిక వ్యవస్థకు మంచి జరుగుతుందని ఆశించవచ్చు.

**- దువ్వూరి సుబ్బారావు,**
ఆర్‌బిఐ మాజీ గవర్నర్.

* స్వతంత్ర భారత్‌లో తొలి కేంద్ర బడ్జెట్‌ను 1947 నవంబరు 26న నాటి ఆర్థిక మంత్రి ఆర్కే షణ్ముఖం శెట్టి ప్రవేశపెట్టారు.
* దేశంలో అత్యధికసార్లు (10) బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్‌దే.
* బ్రిటిష్ కాలం నుంచి 1999 వరకు ఫిబ్రవరి చివరి పనిదినాన సాయంత్రం 5 గం.లకు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేవారు. ఆర్థిక శాఖ మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా పాత సాంప్రదయాన్ని మార్చి ఫిబ్రవరి 1ఉదయం 11 గంటలకు ప్రవేశపెట్టడం మొదలుపెట్టారు.
* జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవిలో ఉండి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.
* కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా 8 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా రికార్డును నెలకొల్పారు.
* బ్రిటిష్ కాలం నుంచి కేంద్ర బడ్జెట్ కాపీల్ని లెదర్ సూట్‌కేస్‌లో తీసుకువచ్చేవారు. 2019లో నిర్మలా సీతారామన్ బాహీ ఖాతాగా పిలిచే ఎరుపు రంగు వస్త్రంలో (క్లాత్ బ్యాగ్) బడ్జెట్ ప్రతులు తీసుకొచ్చారు. దీనిపై జాతీయ చిహ్నం ముద్రించబడి భారతీయ సంస్కృతికి తెరదీశారు.
* కరోనా సమయంలో డిజిటల్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. కొత్త యాప్ కూడా లాంఛ్ చేశారు. దీంట్లోనే బడ్జెట్ గురించి పూర్తిగా తెలుసుకునే వీలుంది.

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ANALOGY

**అనాలజీ - పోలిక పరీక్ష**

**●సినోనిమ్ రిలేషన్‌షిప్‌కు సంబంధించినవి**

❐ ప్రశ్న : కోపము : ఆగ్రహము అయితే అందనమునకు ?

ఎ. చీకటి    బి. అందవిహీనము
సి. రమ్యము    డి. ఏదీకాదు

జవాబు : (సి) రమ్యము.

వివరణ : కోపము, ఆగ్రహము అనేవి ఒకదానికొకటి పర్యాయపదాలు. అదేవిధముగా అందమునకు సమానమైన అర్థము రమ్యము అవుతుంది.

**●స్టడీ మరియు టెర్మినాలజీకి సంబంధించినవి**

❐ నెఫ్రాలజీ : మూత్రపిండాలు :: ............... : చెట్లు

ఎ. జువాలజీ    బి. కెమిస్ట్రీ
సి. న్యూరాలజీ    డి. బోటనీ

జవాబు : (డి) బోటనీ

వివరణ : మూత్రపిండాల గురించి అధ్యయనం చేయు శాస్త్రమును నెఫ్రాలజీ అంటారు. అదేవిధముగా చెట్లను గురించి అధ్యయనం చేయు శాస్త్రమును బోటనీ అంటారు.

గమనిక : పైన తెలిపిన పద్ధతులు కాకుండా ఇంకా విద్యార్థులు సౌండ్ మరియు దానికి సంబంధించినవి, వర్కర్ మరియు ప్రొడక్ట్ రిలేషన్‌షిప్‌కు సంబంధించినవి, ప్రొడక్ట్ మరియు రా మెటీరియల్‌కు సంబంధించినవి ఇలా వివిధ రకాల సంబంధాల మధ్య అవగాహన కలిగి ఉండాలి. అనాలజీలో ఇంకా చాలా రకాల ప్రశ్నలు, వాటి జవాబులను ఇపుడు మీకు ఇస్తున్నాము. చాలా జాగ్రత్తగా చదవాలి.

❐ ప్రశ్న : కూడికకు తీసివేత ఎలా రాస్తామో గుణకారానికి ....?

ఎ. సమీకరణం    బి. భాగాహారము
సి. హెచ్చవేత    డి. ఏదీకాదు.

జవాబు : (బి) భాగాహారము.

వివరణ : కూడికకు వ్యతిరేకము తీసివేత అయితే గుణకారానికి వ్యతిరేకము భాగాహారము అవుతుంది.

❐ ప్రశ్న : రాత్రికి చంద్రుడు అయితే పగలు ......?

ఎ. ఆకాశం    బి. గ్రహాలు
సి. సూర్యుడు    డి. నక్షత్రాలు

జవాబు : (సి) సూర్యుడు

వివరణ : రాత్రి సమయములో చంద్రుడు వస్తాడు పగలు సమయంలో సూర్యుడు కనబడుతాడు.

❐ ప్రశ్న : ఆదివారమునకు సోమవారము అయితే జులైకి ........?

ఎ. మే    బి. సెప్టెంబరు
సి. జూన్    డి. ఆగష్టు

జవాబు : (డి) ఆగష్టు

వివరణ : ఆదివారం తరువాత సోమవారం వస్తుంది. అలాగే జులై తరువాత ఆగష్టు నెల వస్తుంది.

❐ ప్రశ్న : సైకాలజీ మనస్తత్వ శాస్త్రానికి సంబంధించినట్లయితే బోటనీ ......... కి సంబంధించినది.

ఎ. వృక్షములు    బి. జంతువులు
సి. నీరు    డి. పరిసరాలు.

జవాబు : (ఎ) వృక్షములు


వివరణ : సైకాలజీ మనస్తత్వ శాస్త్రము గురించి తెలుపును. అలాగే బోటనీ చెట్లను గురించి తెలుపును.

❐ ఏకత్వానికి : భిన్నత్వం అయితే స్వార్థానికి .......?

ఎ. తెలివి    బి. పరోపకారం
సి. కలహం    డి. అహంకారం.

జవాబు : (బి) పరోపకారం.

వివరణ : ఏకత్వానికి వ్యతిరేకం భిన్నత్వం అయితే




స్వార్థానికి వ్యతిరేకం పరోపకారం అవుతుంది.

❐ ప్రశ్న : ఈతకు స్విమ్మింగ్ పూల్ ఎలాగో, స్కేటింగ్ కు ............. లాంటిది.

ఎ. నేల    బి. నీరు
సి. మంచుతలాలు    డి. ఏవీకావు

జవాబు : (సి) మంచుతలాలు

వివరణ : ఈతకు స్విమ్మింగ్ పూల్ ఎంత అవసరమో అలాగే స్కేటింగ్‌కు మంచుతలాలు అవసరం.

❐ ప్రశ్న : వస్త్రానికి దారం అయితే కట్టడానికి .............. అవసరం.

ఎ. కిటికీ    బి. కార్మికుడు
సి. గాలి    డి. ఇటుక

జవాబు : (డి) ఇటుక

వివరణ : వస్త్రం కుట్టటానికి దారం అవసరం అయితే ఇల్లు కట్టడానికి ఇటుకలు కూడా అంతే అవసరం.

❐ప్రశ్న : పక్షికి గాలి ఎలాంటిదో, చేపకు ............... అవసరం.

ఎ. వాయువు    బి. నీరు
సి. బురద    డి. ఒడ్డు

జవాబు : (బి) నీరు

వివరణ : పక్షి ఎగురుటకు గాలి ఎంత అవసరమో అలాగే చేపకు నీరు కూడా అంతే అవసరం.

❐ ప్రశ్న : బొగ్గుకు నలుపు అయితే సున్నముకు .............?

ఎ. తెలుపు    బి. ఎరుపు
సి. ఆకుపచ్చ    డి. నీలం.

జవాబు : (ఎ) తెలుపు

వివరణ : బొగ్గు నలుపు రంగులో ఉంటే సున్నము తెలుపు రంగులో ఉంటుంది.

❐ ప్రశ్న :- నైపుణ్యము : విజయము :: తెలివితక్కువతనము : ...........?

ఎ. కృషి    బి. శ్రమ
సి. జయం    డి. అపజయం

జవాబు : (డి) అపజయం

వివరణ : నైపుణ్యముతో విజయము చేకూరును. అలాగే తెలివితక్కువతనము ద్వారా అపజయం కలుగును.

❐ ప్రశ్న :- బంగారం : నక్లెస్ :: ఇనుము : ?

ఎ. రిబ్బన్    బి. చొక్కా
సి. పుస్తకం    డి. బకెట్

జవాబు : (డి) బకెట్

వివరణ : బంగారంతో నక్లెస్ తయారుచేస్తారు. ఇదేవిధముగా ఇనుముతో బకెట్ తయారు చేస్తారు.

❐ ప్రశ్న :- 13:169 :: 7: ?

ఎ. 10    బి. 40
సి. 49    డి. 77

13:169లో $13 \times 13=169$. అదేవిధముగా 7:? లో $7 \times 7=49$.

జవాబు : (సి) 49

❐ ప్రశ్న :- 14:44 :: 29:?

ఎ. 59    బి. 39    సి. 45    డి. 55

జవాబు :

14:44 అంటే 14కి 30 కలిపితే 44 వస్తుంది. ఇదే విధముగా 29కి 30 కలిపితే 59 వస్తుంది.

జవాబు : (ఎ) 59

❐ ప్రశ్న :- విజ్ఞానము : పుస్తకాలు :: చికిత్స : ?

ఎ. రోగము    బి. ఆసుపత్రి
సి. వైద్యుడు    డి. మందులు

జవాబు : (డి) మందులు

విజ్ఞానము అనేది పుస్తకాలు వల్ల వస్తుంది మరియు చికిత్స చేయుటకు మందులు అవసరం.

❐ ప్రశ్న :- దుఃఖం : సంతోషం :: కష్టము : ...?

ఎ. సుఖము    బి. నష్టము
సి. బీదరికం    డి. సులభం

జవాబు : (ఎ) సుఖము

దుఃఖమునకు వ్యతిరేకం సంతోషం. అదేవిధంగా కష్టమునకు వ్యతిరేక పదము సుఖము.

❐ ప్రశ్న :- చెట్టు : వేరు :: ఇల్లు : ?

ఎ. గోడలు    బి. తలుపు
సి. పునాది    డి. పైకప్పు

జవాబు : (సి) పునాది.

చెట్టు బలంగా ఉండాలంటే వేర్లు అవసరం. అలాగే ఇల్లు స్థిరంగా ఉండాలంటే పునాది చాలా అవసరం.

❐ ప్రశ్న :- సినిమా:వినోదం :: దినపత్రిక : ........?

ఎ. సమాచారానికి    బి. కాలక్షేపానికి
సి. విచారానికి    డి. సంతోషానికి

జవాబు : (ఎ) సమాచారానికి.

వివరణ : సినిమా అనేది వినోదానికి సంబంధించినది. అదేవిధముగా దినపత్రిక అనేది సమాచారానికి సంబంధించినది.

❐ ప్రశ్న:- తలకు:మెడ :: నోటికి:?

ఎ. ఆహారం    బి. నాలుక
సి. నీరు    డి.మాట

జవాబు : (బి) నాలుక

తలకు మెడ చాలా అవసరం. అదేవిధంగా నోటికి నాలుక కూడా చాలా అవసరం.

❐ ప్రశ్న:- మాంసాహారి:పులి :: శాఖాహారి:?

ఎ. కుక్క    బి. సింహము
సి. చిరుతపులి    డి. ఆవు

జవాబు : (డి) ఆవు

మాంసాహారి పులి అయితే శాఖాహారి ఆవు అవుతుంది.

❐ ప్రశ్న:- పుస్తకము:పేజీలు :: పుష్పము:?

ఎ. కొమ్మలు    బి. రేకులు
సి. ఆకులు    డి. వాసన

జవాబు : (బి) రేకులు

వివరణ : పుస్తకములో పేజీలు ఉంటాయి. పుష్పములో రేకులు ఉంటాయి.

❐ ప్రశ్న :- పాఠశాల:ఉపాధ్యాయులు :: కర్మాగారము:?

ఎ. రాజకీయ నాయకులు    బి. తీవ్రవాదులు
సి. కార్మిక నాయకులు    డి. అందరూ ఉంటారు.

జవాబు : (సి) కార్మిక నాయకులు.

వివరణ : పాఠశాలలో ఉపాధ్యాయులు ఉంటారు. అలాగే కర్మాగారములో కార్మిక నాయకులు మాత్రం ఉంటారు.

❐ప్రశ్న :- నక్క:మోసం :: కుక్క:?

ఎ. కోపము    బి. పిరికితనం
సి. తెలివి    డి. విశ్వాసం.

జవాబు :(డి) విశ్వాసము.

నక్క మోసం చేస్తుంది. ఇక్కడ జంతువు యొక్క గుణము తెలియజేస్తున్నది. అలాగే కుక్క విశ్వాసముగా ఉంటుంది.

❐ ప్రశ్న:- 43:57 :: 36:?

ఎ. 46    బి. 48    సి. 50    డి. 64

జవాబు : (సి) 50

43:57లో 43కి 14 కలిపితే 57 వస్తుంది. అదేవిధముగా 36కి 14 కలిపితే 50 వస్తుంది.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

(Continued from last week.. )

**నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం :**

- ప్రారంభం : 14, నవంబరు, 2004
- అనుబంధ వేతన ఉపాధిని సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం చే ప్రారంభించబడినది.
- గ్రామీణ పేద ప్రజలకు ఆహారం మరియు నగదు అందించే ఆర్థిక కార్యక్రమం.

**లక్ష్యాలు :**

- పేదలకు కనీస ఉపాధి మరియు ఆదాయాన్ని నిర్ధారించడం.
- వలసలను నిరుత్సాహపరచడం.
- ఆరోగ్యం, విద్య, సంక్షేమ సేవలపై దృష్టి సారించడం.
- పర్యావరణ పరిరక్షణ
- మౌలిక సదుపాయాల నిర్మాణాన్ని వేగవంతం చేయడం.

**జననీ సురక్షా యోజన (జెయస్‌వై) :**

- ప్రారంభం : ఏప్రిల్ 12, 2005.
- పేద కుటుంబాలలో సంస్థాగత ప్రసవాన్ని ప్రోత్సహించడం ద్వారా మాతా మరియు శిశు మరణాలను తగ్గించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం.
- నవజాత శిశువులు, వారి తల్లుల ఆరోగ్యానికి అవసరం అయ్యే ఖర్చుల కోసం ఈ పథకం ద్వారా వారి అకౌంట్లో నేరుగా రూ. 6,000/-లను జమ చేయబడుతుంది.
- తల్లి, పుట్టిన పిల్లలకు సరైన పోషణ, ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ఉద్దేశ్యం.

**జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్) :**

- ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్ అనేది పేదరిక నిర్మూలన ప్రాజెక్టు
- గ్రామీణ పేదలలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం దీని లక్ష్యం.
- ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్ 2011లో ప్రారంభించబడినది.
- ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్‌ని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అమలు చేస్తోంది.
- స్వర్ణజయంతి గ్రామీణ స్వరోజ్‌గార్ యోజనలు పునర్నిర్మించడం ద్వారా ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్‌ను ఏర్పాటు చేసారు.
- స్వయం సహాయక బృందాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది.
- గ్రామీణ పేదలను సంఘటితం చేయటం పై దృష్టి పెడుతుంది.
- స్వయం ఉపాధికై ఋణ సదుపాయం అందిస్తుంది.
- మార్చి 29, 2016లో ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్ పేరును దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (డే-ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్)గా మార్చబడింది.
- సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం (ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్-ఐఎడిపి) :
- 1960 సంవత్సరంలో ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్‌లో మొదటి ప్రధాన ప్రయోగంగా ఐఏడిపి ప్రారంభించబడింది.
- వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి 1960లో ప్రారంభించబడింది.
- ఈ కార్యక్రమాన్ని 'ప్యాకేజీ ప్రోగ్రామ్' అని కూడా పిలుస్తారు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జనవరి 20 - జనవరి 26**

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధించే దస్త్రంపై సంతకం చేశారు. దీనికి ప్రతిస్పందనగా కెనడా అమెరికా నుంచి తమ దేశానికి వచ్చే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై తాము 25 శాతం సుంకాలు విధిస్తునట్టు ప్రకటించింది.
- దక్షిణార్ధగోళములో అతి పెద్ద హిందూ ఆలయం, దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ప్రారంభమైంది.
- గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని పాలస్తీనీయులను తాత్కాలికంగా ఈజిప్ట్, జోర్డాన్ దేశాలకు తరలించాలనే ఆలోచనను అరబ్ దేశాలు తిరస్కరించాయి.
- అత్యధిక సమయం స్పేస్‌వాకింగ్ చేసిన తొలి మహిళా వ్యోమగామిగా భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ రికార్డ్ సృష్టించారు. ఆమె 62 గంటల 6 నిమిషాలపాటు స్పేస్‌వాక్ చేశారు.
- గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గూగుల్ మ్యాప్స్ ఇకపై గల్ఫ్ ఆఫ్ అమెరికాగా చూపించనుంది. ఈ నెల 25న గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును మార్చుతూ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు జారీచేయటంతో ఈ మేరకు గూగుల్ మ్యాప్స్‌లో కూడా మార్పులు చేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది.
- మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 82 పరుగులు చేసింది. ఇండియా 11.2 ఓవర్లలో 84 పరుగులు చేసింది. టోర్నీలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన త్రిషకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు 'ప్లేయర్ ఆఫ్ సిరీస్' అవార్డులు దక్కాయి.
- ఇండియా క్రికెట్ జట్టు ఇంగ్లండ్‌ను చివరి టీ 20లో ఓడించి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో 14 వికెట్లు పడగొట్టిన వరుణ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.
- ప్రపంచవ్యాప్తంగా కార్బన ఉద్గారాల రేటు ప్రస్తుతం ఉన్నట్లుగా కొనసాగితే 2100 నాటికి సముద్ర మట్టాలు 0.5 నుంచి 1.9 మీటర్లు పెరగవచ్చని ఓ అధ్యయనంలో పేర్కొంది. ఇది ఐక్యరాజ్య సమితి ప్రస్తుత అంచనా కంటే 90 సెంటీమీటర్లు ఎక్కువ.

## రాష్ట్రీయం

**జనవరి 27 - జనవరి 26**

- ప్రజలకు త్వరితగతిన మొబైల్ ద్వారా సేవలు అందించేందుకు ఉద్దేశించిన ఈ గవర్నెన్స్ వాట్సాప్ సేవలను ఏపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సేవల కోసం ప్రభుత్వం అధికారికంగా వాట్సాప్ నంబరును 91 95523 00009 ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.
- ఏపీ డీజీపీగా హరీశ్ గుప్తాకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది.
- రిపబ్లిక్‌డే వేడుకలలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన పరేడ్‌లో ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన ఏటికొప్పాక బొమ్మల శకటానికి మూడో స్థానం లభించింది.
- కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి పోలవరం ప్రాజెక్టు కోసం రూ.5936 కోట్లను కేటాయించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించారు.
- విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరగదని కేంద్ర ఉకు-గనులశాఖ మంత్రి కుమారస్వామి స్పష్టం చేశారు.
- కేంద్రబడ్జెట్‌లో రైల్వేకు సంబంధించి తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయించినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.






## జాతీయం

**జనవరి 20 - జనవరి 26**

- దేశంలో మొదటిసారిగా ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని ఉత్తరాఖండ్ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శ్రీహరికోట లోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 తో 100వ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి చరిత్ర సృష్టించింది. ఇస్రో ఇప్పటివరకు 548 ఉపగ్రహాలను కక్ష్యల్లోకి చేరవేసి రికార్డు సాధించింది. వాటి మొత్తం బరువు 120 టన్నులు. అందులో 433 విదేశీ ఉపగ్రహాలు కావడం గమనార్హం.
- పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య కోర్సుల అడ్మిషన్లలో నివాసం ఆధారంగా రిజర్వేషన్ల కోటాను సు ప్రీంకోర్టు రద్దు చేసింది.
- మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) నవీన్ చావ్లా కన్నుమూశారు.
- నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది.
- చండీగఢ్ నూతన మేయర్ గా బీజేపీ అభ్యర్థి హర్‌ప్రీత్ కౌర్ బబ్లా ఎన్నికయ్యారు.
- వివాహం చేసుకోకుండా కలిసి జీవిస్తున్న జంటలు ఇక నుంచి తమ సహజీవనంపై ఒప్పందం, రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని రాజస్థాన్ హైకోర్టు ఆదేశించింది



- ఏడేళ్ల కాలానికి విస్తరించిన రూ. 34,300 కోట్ల పెట్టుబడి అంచనాతో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- వక్ఫ్ సవరణ బిల్లును కొన్ని సిఫారసులతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ఆమోదించింది
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టపరిచే చర్యలలో భాగంగా 2020 నుంచి నిలిపివేసిన కైలాశ్ మానస్ సరోవర్ యాత్రను 2025 వేసవి నుంచి పునరుద్ధరించాలని భారత్, చైనా నిర్ణయించాయి.
- ఖలిస్థానీ నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో ఏ విదేశీ ప్రభుత్వ హస్తం ఉన్నట్టు ఆధారాలేవీ లభించలేదని కెనడా ప్రభుత్వం నిర్వహించిన ఓ విచారణ కమిటీ తేల్చింది. 2023 జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలోని గురుద్వార వెలుపల నిజ్జర్ హత్యకు గురయ్యాడు. దీని వెనుక భారత హస్తం ఉందని కెనడా గతంలో ఆరోపించింది.
- కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో చైనా కంపెనీ డీప్‌సీక్ అభివృద్ధి చేసిన ఏఐ టూల్ 'డీప్‌సీక్ ఆర్1' పెను సంచలనాలను సృష్టిస్తున్నది. ఓపెన్ ఏఐకు చెందిన చాట్‌జీపీటీ, గూగుల్‌కు చెందిన జెమినీ, మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన అజురా, కోపైలట్‌ను అధిగ మించి 'డీప్‌సీక్' కొత్త రికార్డులు సృష్టిస్తున్నది. డీప్‌సీక్ మోడల్‌కు శిక్షణ ఇచ్చేందుకు తక్కువ సామర్థ్యం కలిగిన ఎన్విడియా హెచ్ 800 చిప్‌లను వాడారు. దీంతో యాప్ తయారీ, సేవల వ్యయం భారీగా తగ్గిపోయింది. మిగతా చాట్‌బాట్‌లు యూజర్ల నుంచి సబ్‌స్క్రిప్షన్ల పేరిట కొంత రుసుము వసూలు చేస్తుండగా 'డీప్‌సీక్' యాప్ ఫ్రీగా అందుబాటులోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్ నుంచి అతి తక్కువ కాలంలో అత్యధిక డౌన్‌లోడ్‌లు సాధించిన యాప్‌గా 'డీప్‌సీక్' నిలిచింది. చైనాకు చెందిన ఐటీ ఇంజినీర్ లియాంగ్ వెన్‌ఫెంగ్ 'డీప్‌సీక్' సంస్థ వ్యవస్థాపకుడు.




# విద్య, ఉద్యోగ సమాచారం

**తెలంగాణ ప్రవేశ పరీక్షల షెడ్యూల్ -2025**

తెలంగాణలో ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌లను ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్ (ఎంసెట్) జరగనుంది. వీటి వివరాలు.. తెలంగాణ ఈఏపీసెట్ నోటిఫికేషన్ విడుదల తేదీ: 20-02-2025, అప్లికేషన్ల స్వీకరణ తేదీలు: ఫిబ్రవరి 25 నుంచి ఏప్రిల్ 4 వరకు అగ్రికల్చర్ & ఫార్మసీ పరీక్ష తేదీలు: ఏప్రిల్ 29,30 ఇంజినీరింగ్ పరీక్ష తేదీలు: మే 2, 3, 4, 5


**ప్రవేశ పరీక్షల షెడ్యూల్**

- ఏప్రిల్ 29, 30 తేదీల్లో టీజీ ఈఏపీసెట్ అగ్రికల్చర్, ఫార్మసీ
- మే 2 నుంచి 5వరకు టీజీ ఈఏపీసెట్ ఇంజినీరింగ్ పరీక్షలు
- మే 12న టీజీఈసెట్
- జూన్ 1న టీజీ ఎడ్ సెట్
- జూన్ 6న టీజీ లా సెట్, పీజీ ఎల్.సెట్
- జూన్ 8,9న టీజీ ఐసెట్
- జూన్ 16 నుంచి 19 వరకు టీజీ పీజీ ఈసెట్
- జూన్ 11 నుంచి 14 వరకు టీజీ పీఈసెట్ పరీక్షలు

**టీఎస్ పీజీఈసెట్ 2025 నోటిఫికేషన్**

తెలంగాణ పీజీ ఈసెట్ షెడ్యూల్‌ను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఈ టీజీ పీజీ ఈసెట్ నోటిఫికేషన్‌ను మార్చి 12న విడుదల చేస్తారు. మార్చి 17 నుంచి 19 వరకు దరఖాస్తులు చేసు కొనేందుకు అవకాశం కల్పించారు. జూన్ 16 నుంచి 19 వరకు టీజీ పీజీఈసెట్ 2025 పరీక్షలు నిర్వహిస్తారు.

టీజీ పీజీఈసెట్ 2025 నోటిఫికేషన్ ద్వారా ఏరోస్పేస్ ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, బయో-మెడికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, బయో-టెక్నాలజీ, కెమికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్,




కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్, ఫుడ్ టెక్నాలజీ, మెటలర్జికల్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, నానో టెక్నాలజీ, జియో-ఇంజినీరింగ్ అండ్ జియో-ఇన్ఫర్మాటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, ఫార్మసీ, టెక్స్‌టైల్ టెక్నాలజీ తదితర 19 విభాగాల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

తెలంగాణ స్టేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీ పీజీఈసెట్ 2025) ర్యాంకు ఆధారంగా ఆయా కోర్సుల్లో ఫుల్ టైమ్, ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవెల్ ఫార్మ్‌డీలో ప్రవేశాలు కల్పిస్తారు. పీజీఈసెట్- 2025 కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత కోర్సును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, బీఫార్మసీ ఉత్తీర్ణులై ఉండాలి. పూర్తి వివరాలను నోటిఫికేషన్ చూడండి.

**ఇంటర్ హాల్‌టికెట్లు విడుదల..**

తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల హాల్ టిక్కెట్‌లను, విడుదల చేసింది. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను అధికారిక వెబ్‌సైట్ https://tgbie.cgg.gov.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఫస్టియర్ విద్యార్థులకు థియరీ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవుతాయి. సెకండియర్ పరీక్షలు మార్చి 6 నుంచి ప్రారంభమవుతాయి.

**సీబీఎస్ఈ క్లాస్ 10 ,12 అడ్మిట్ కార్డ్ విడుదల.**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ పరీక్షా సంగం పోర్టల్‌లో 2025 బోర్డు పరీక్షల కోసం 10, 12 తరగతుల అడ్మిట్ కార్డ్‌లను విడుదల చేసింది. విద్యార్థులు వాటిని బోర్డు వెబ్‌సైట్ నుండి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోలేరు. అడ్మిట్‌కార్డ్ పొందేందుకు విద్యార్థులు తప్పనిసరిగా సంబంధిత పాఠశాలలకు వెళ్లాలి. పాఠశాలలు వాటిని డౌన్‌లోడ్ చేసుకోవడానికి https://www.cbse.gov.in/ వెబ్‌సైట్ ద్వారా లాగిన్ కావాలి. ఫిబ్రవరి 15వ తేదీ నుంచి సీబీఎస్ఈ బోర్డ్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. 10వ తరగతి మార్చి 18వ తేదీన, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4న ముగుస్తాయి. భారతదేశం, విదేశాల్లోని 8,000 పాఠశాలల నుంచి సుమారు 44 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు. పరీక్షల వివరాల కోసం విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://www.cbse.gov.in చూడాలి.

**మెగా డీఎస్సీ నోటిఫికేషన్...మార్చిలో....**

ఏపీలో కూటమి సర్కారు కొలువుతీరిన తొలిరోజునే 16,317 పోస్టులను భర్తీకై మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం చంద్రబాబు తొలి సంతకం చేశారు. నవంబర్ 6వ తేదీన డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడుతుందని చెప్పిన పాఠశాల విద్యాశాఖ హఠాత్తుగా ఈ ప్రకటనను వాయిదా వేసింది. జూన్ నుంచి నిరుద్యోగులను ఊరిస్తూన్న ఈ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తర్వాత వివిధ కారణాలతో వాయిదా పడుతోంది. మార్చిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

**జేఈఈ ఆన్‌లైన్ క్లాసులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జేఈఈలో రాణించేందుకు ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు చెన్నైలోని ఐఐటీ ప్రొఫెసర్లతో ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తోంది. ఈ కోచింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం 'విద్యాశక్తి'గా నామకరణం చేసింది.